
4 లో

ఉబ్బసానికి చేప ప్రసాదంతో ఉపయోగం లేదు

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )

Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక :155 | శనివారం 07 జూన్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 | ఫోన్ : 9441877695


3 లో

చిన్నారుల కళ్ళలో ఆనందమే లక్ష్యం

# ఉద్యోగులకు బాసటగా ప్రజా ప్రభుత్వం..!

- దీర్ఘకాలంగా పెండింగ్ సమస్యలకు మోక్షం
- రెండు డీఏల చెల్లింపుకు అంగీకారంతో ఊరట
- ఆరోగ్య పథకం అమలుకు ట్రస్ట్ ఏర్పాటుతో లాభం
- త్రిసభ్య కమిటీ దృష్టికి వచ్చిన ఇతర అంశాలను సైతం పరిశీలించాలి
- ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- మంత్రి పొంగులేటిని కలిసిన రెవెన్యూ ఉద్యోగులు
- కాబినేట్ నిర్ణయాల పట్ల సీఎం, ఇతర మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు
- మీడియా సమావేశంలో ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ లచ్చిరెడ్డి



హైదరాబాద్ బ్యూరో,06 జూన్ (కెరటం న్యూస్): రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉద్యోగులకు బాసటగా నిలుస్తుందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేయూతగా నిలుస్తుందన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తుందన్నారు. రాష్ట్ర కాబినేట్ ఉద్యోగుల విషయంలో గురువారం తీసుకున్న నిర్ణయాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. రెండు డీఏల చెల్లింపు, ఆరోగ్య పథకం అమలుకు ట్రస్ట్ ఏర్పాటు, పెండింగ్ బిల్లుల చెల్లింపుకు ప్రతి నెల రూ.700 కోట్ల విడుదల, ఎన్నికల సమయంలో జరిగిన బదిలీ అయిన ఉద్యోగులు సొంత జిల్లాలకు తిరిగి వెళ్లెలా, తదితర అంశాలపై తీసుకున్న నిర్ణయాల పట్ల సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రులకు, ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలను తెలిపారు.

నాంపల్లి సీసీఎల్ఏ కార్యాలయం ప్రాంగణంలోని డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ కార్యాలయం శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, జేఏసీ నాయకులు మాట్లాడారు. రాష్ట్రంలో ఫ్రెండ్లీ ప్రభుత్వం నడుస్తుందన్నారు. దీంతోనే ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై ముగ్గురు ఐఏఎస్ అధికారులతో ఛైర్మన్‌గా నవీన్‌మిట్టల్ సారధ్యంలో త్రి సభ్య కమిటీని ఏర్పాటు చేసి రాష్ట్రంలోని అన్ని ఉద్యోగ సంఘాలతో చర్చలు జరుపడమే కాకుండా వినతులను తీసుకుందన్నారు. తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కాంటిజెంట్ ఉద్యోగులు మరియు పెన్షనర్ల సమస్యలను పరిగణలోకి తీసుకుని ఆమోదించిన తీర్మానాలను మూడు విభాగాలుగా చేసి అత్యవసర, ఆర్థికేతర, ఆర్థిక సమస్యలు అధికారులకు వివరించడం జరిగిందన్నారు. ఉద్యోగులందరికీ నగదు రహిత వైద్యం అందించాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, నూతన పెన్షన్ విధానం(సీపీఎస్) రద్దు చేసి, పాత పెన్షన్ (ఓపీఎస్) పునరిద్దంచాలని, పొరుగు సేవల ఉద్యోగుల కొరకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, 317 జీఓ ద్వారా మరి కొన్ని రకాల బదిలీలకు అవకాశం కల్పించాలని కోరామన్నారు.ఇదే కాకుండా ప్రభుత్వ ఖజానా పై తక్షణ భారం పడని 24 అంశాలను తొలుత పరిష్కరించి, ఆ తర్వాత మిగిలిన 14 పైగా ఆర్థిక భారం పడే అంశాలను దశల వారీగా పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు.

రూ.10 లక్షల లోపు బిల్లులను ఈ-కుబేర్ ద్వారా క్లియరెన్స్ చేయాలని కోరామన్నారు. దీనికి ప్రభుత్వం ప్రతి నెలలో రూ.700 కోట్లు క్లియర్ చేసేందుకు అంగీకారం తెలిపిందన్నారు. ఇది ప్రతి ఉద్యోగికి ఎంతో లాభమన్నారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం ద్వారా క్యాష్‌లెస్ వైద్య చికిత్స అందించేందుకు అత్యుత్తమ ఆరోగ్య పథకం కోసం ట్రస్ట్‌ను ఏర్పాటు చేయనుందన్నారు. ఈ ట్రస్ట్‌లో ఉన్నతాధికారులు, ఉద్యోగులే సభ్యులుగా ఉండే విధంగా రూపొందించడంతో ఇబ్బందులు తలెత్తవన్నారు. సాధారణ బదిలీలు, మరియు సాధారణ ఎన్నికల సమయంలో బదిలీ అయిన అధికారులను పూర్వ జిల్లాలకు బదిలీ చేయాలని కోరామన్నారు. దీనిపై కూడా కాబినేట్ సానుకూలంగా స్పందించడంతో చాలా మంది ఉద్యోగులకు లాభం జరుగుతుందన్నారు. మరో కొన్ని అంశాలను కూడా ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లామన్నారు. వాటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తారని ఆశిస్తున్నామన్నారు. వాటిలో ప్రధానంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) రద్దు చేసి, ఓపీఎస్ (ఓల్డ్ పెన్షన్ స్కీమ్) పునరుద్ధరణ చేయాలన్నారు. జీ.ఓ. 317 ప్రకారం, అంతరజిల్లా దంపతుల కేసులను భవిష్యత్తులో ఖాళీల్లో పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అలాగే సీనియారిటీ ఆధారంగా ఇతర జోన్లు/జిల్లాలకు బదిలీ అయిన ఉద్యోగులను, వారు ముందుగా పనిచేసిన ప్రాంతాలలో భవిష్యత్‌లో వచ్చే ఖాళీల్లో తిరిగి తీసుకోవాలని కోరారు.

**మంత్రి పొంగులేటికి ధన్యవాదాలు..**

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సైతం రెవెన్యూ ఉద్యోగ సంఘాల నాయకులు కలిసి క్యాబినేట్ నిర్ణయం పట్ల ధన్యవాదాలు తెలిపారు.

2 లో


2 లో

## చీనాబ్ రైల్వే వంతెన ప్రారంభం..

### జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ

న్యూస్ డెస్క్,06 జూన్ (కెరటం న్యూస్): పహల్గాం టెర్రర్ అటాక్ తర్వాత తొలిసారిగా ప్రధాని నరేంద్ర మోడీ జమ్ముూకశ్మీర్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన కౌరి-బక్కల్ మధ్య నిర్మించిన చీనాబ్ రైల్వే బ్రిడ్జి ని ఇవాళ ఆయన ప్రారంభించారు. ఆయన వెంట కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో పాటు జమ్ముూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా తో కూడా ఉన్నారు.

## ఈటల వాస్తవాలు బయట పెట్టలేదు : చామల కిరణ్ కుమార్ రెడ్డి

న్యూస్ డెస్క్,06 జూన్ (కెరటం న్యూస్):కాళేశ్వరం విచారణ కమిషన్ ముందు మాజీ మంత్రి ఈటల రాజేందర్ వాస్తవాలు దాచారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఈటల నిజాలు చెప్పి ఉంటే గౌరవం ఉండేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్‌కు కేబినెట్ ఆమోదంతో జరిగిందని అన్నారని, వాస్తవానికి దాని డిజైనింగ్ అంతా ఎవ్వరి ప్రమేయం లేకుండా కేసీఆర్ ఫామ్‌హౌస్‌లోనే జరిగిన విషయం చెబితే బాగుండు అని విమర్శించారు.


2 లో

## సింగరేణి కూడా విదేశాల్లో బ్లాకులు కొనాలి : కిషన్ రెడ్డి


2 లో

- క్రిటికల్ మినరల్స్ సరఫరా బలోపేతానికి భారత్ కీలక ఒప్పందాలు
- గత 10 ఏళ్లలో గనుల రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తెచ్చిన మోదీ ప్రభుత్వం
- భవిష్యత్ శక్తి అవసరాలకు కీలకం క్రిటికల్ మినరల్స్ పరిశ్రమలతో సమన్వయం అవసరం: కిషన్ రెడ్డి

## ఇండియాలో ఎలాన్ మస్క్ స్టార్‌లింక్ సేవలకు లైసెన్స్

న్యూస్ డెస్క్,06 జూన్ (కెరటం న్యూస్):చాలా కాలంగా ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఎదురుచూస్తున్న రోజు రానే వచ్చింది. ఆయనకు చెందిన ఇంటర్నెట్ సేవల సంస్థ స్టార్ లింక్ భారత మార్కెట్లో ఎంట్రీకి చేస్తున్న ప్రయత్నాలకు ప్రస్తుతం గ్రీన్ సిగ్నల్ లభించింది. దీంతో త్వరలోనే భారతదేశంలో కూడా వేగవంతమైన శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సేవలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి.



2 లో

## ఎమ్మెల్యేల పనితీరు సరిగ్గా లేదు : టీపీసీసీ చీఫ్

- పనితీరుపై ఆత్మపరిశీలన చేసుకోవాలి
- ఈ నెలలోనే మంత్రివర్గ, టీపీసీసీ విస్తరణ
- 2028లో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే లక్ష్యం
- రాహుల్‌ను పీఎం చేయడమే ధ్యేయం


2 లో



కాంగ్రెస్ పార్టీ అనుచరులకే

## ఇందిరమ్మ ఇండ్లు..

-మాజీ ఎమ్మెల్యే చల్లా

2 లో

- గృహలక్ష్మీ నిధులు నిలిపేసి లబ్ధిదారులను రోడ్డున పడేసిన కాంగ్రెస్
- కోర్టు ఆదేశాలు కూడా పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం
- బీఆర్ఎస్ ఎంపిక చేసిన లబ్ధిదారులకు అన్యాయం, కాంగ్రెస్ కార్యకర్తలకే ఇళ్లు
- లబ్ధిదారులకు న్యాయం చేసేవరకు పోరాటం కొనసాగిస్తాం: మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి




2 లో

## అన్ని నిర్ణయాలకు కేసీఆరే బాస్

### డిజైన్లతో నాకు సంబంధం లేదు..

- ఆర్థిక శాఖ బాధ్యత బడ్జెట్ కేటాయింపుల వరకు మాత్రమే
- కాళేశ్వరం అవినీతిపై చర్యలు తీసుకోవాలి: కమిషన్‌కు ఈటల విజ్ఞప్తి
- కాళేశ్వరం ఖర్చు రూ.83 వేల కోట్లు దాటింది, తుది ఖర్చు తెలియదు: ఈటల

న్యూస్ డెస్క్,06 జూన్ (కెరటం న్యూస్):కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరైన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు.. కాళేశ్వరం డిజైన్లతో తనకు సంబంధం లేదని.. అంతా ఇరిగేషన్ శాఖ చేసుకుందని అన్నారు. కాళేశ్వరం బాధ్యులను శిక్షించాలని అన్నారు ఈటల. కాళేశ్వరం కార్పొరేషన్ తో కూడా ఆర్థిక మంత్రికి సంబంధం ఉండదని అన్నారు. బడ్జెట్ కేటాయింపులు మాత్రమే ఆర్థిక శాఖ బాధ్యత అని... కేటాయింపుల ప్రకారమే నిధులు ఇచ్చామని అన్నారు. కాళేశ్వరం డిజైన్, నిర్మాణం అంతా తానే చేసుకున్నట్లు కేసీఆర్ చెప్పారని.. అన్ని నిర్ణయాలకు కేసీఆర్ బాస్ అని అన్నారు.

కాళేశ్వరం అవినీతిపై చర్యలు తీసుకోవాలని.. బాధ్యులను శిక్షించాలని కమిషన్ ను కోరినట్లు తెలిపారు ఈటల. కాళేశ్వరం ప్రాజెక్టులో తానేమీ చేయలేదని, తన దగ్గర ఏమీ లేదని అన్నారు. తెలంగాణకు మొట్టమొదటి ఆర్థిక మంత్రిగా పనిచేశానని, తెలంగాణ సమాజానికి 25ఏళ్లుగా సుపరిచితుడిని అని అన్నారు




## విభజన చట్టాన్ని ఏపీ అనుసరించలేదు: బనకచర్లపై మంత్రి ఉత్తమ్ సంచలన వ్యాఖ్యలు


2 లో

కెరటం న్యూస్



# ఉద్యోగులకు బాసటగా ప్రజా ప్రభుత్వం..!



మొదటి పేజీ తరువాయి

మిగిలిన రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరించేలా చొరవ చూపాలని కోరారు. సమావేశంలో జేఏసీ కో- ఛైర్మన్లు కె. రామకృష్ణ (తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ల సంఘం), ఎస్. రాములు(తెలంగాణ తహసీల్దార్ల సంఘం), కె.హన్మంత్ రావు(తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం), దేవేందర్(తెలంగాణ కమర్షియల్ టాక్స్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్), జి.కృపాకర్ (తెలంగాణ వ్యవసాయ అధికారుల అసోసియేషన్), కె. రాములు(తెలంగాణ అగ్రికల్చర్ డాక్టర్ల అసోసియేషన్), బాణాల రాంరెడ్డి(తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, డా.జి. నిర్మల(తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్, అశ్వధామారెడ్డి( తెలంగాణ మజ్దూర్ యూనియన్, ఎల్. దర్శన్ గౌడ్(తెలంగాణ సీపీఎస్ ఉద్యోగుల యూనియన్), డా. కత్తి జనార్ధన్(తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్), హబీబ్ మస్తాన్(తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం), గరికె ఉపేందర్ రావు(తెలంగాణ జీపీఓల అసోసియేషన్), ఎస్.వి. సుబ్బయ్య(తెలంగాణ న్యాయ విభాగ ఉద్యోగుల సంఘం), మహిపాల్ రెడ్డి(సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్), ఊదరి గోపాల్, ఉద్యోగుల యూనియన్), పీహెచ్. రవి(తెలంగాణ డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్స్ (డిఆర్) సంఘం), ఎస్. నర్సింలు(రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్, రొక్కం దేవిక(తెలంగాణ వైద్య & ఆరోగ్య మహిళా ఉద్యోగుల సంఘం), బి. సుదర్శన్ గౌడ్(తెలంగాణ ప్రభుత్వ ఫార్మసీ అధికారుల సంఘం), ఎం. చంద్ర శేఖర్ గౌడ్(టీజీ బీసీ ఉపాధ్యాయ సంఘం), కొంగల వెంకట్(ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం), కె. సాయిరెడ్డి(తెలంగాణ వైద్య %డ% పబ్లిక్ హెల్త్ ఉద్యోగుల యూనియన్, పి. లక్ష్మయ్య(తెలంగాణ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల), ఎస్. నర్సింలు(రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్, ఆవుల సైదులు(తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ ఉద్యోగులు, టీచర్స్ %డ% లెక్చరర్స్ అసోసియేషన్, శిరందాసు రాందాస్(ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సంఘం, డా. రామకృష్ణ(తెలంగాణ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయ సంఘం), ఎస్. హరి కిషన్(గిరిజన ఉపాధ్యాయుల సంఘం, కె. సందీప్ కుమార్(తెలంగాణ ఎస్సీ ఉద్యోగుల సంఘం), మహమ్మద్ మోహినుద్దిన్(మైనారిటీ ఉద్యోగుల సంక్షేమ సంఘం, ఆర్. కిరణ్ కుమార్(టెక్నికల్ ఎడ్యుకేషన్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం), శ్రీకాంత్(తెలంగాణ పంచాయితీ కార్యదర్శుల సంఘం), హేమలత(తెలంగాణ భాష, సాంస్కృతిక శాఖ ఉద్యోగుల సంఘం), జి. మహేష్ కుమార్(తెలంగాణ సీడ్ కార్పొరేషన్ అసోసియేషన్), సుగంధిని (హెచ్ ఎండబ్ల్యూఎస్ %డ% ఎస్ బీఈ డబ్ల్యూఏ), ఎస్. వివేక్(స్పాస్ ఫోరం), తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కూడా విదేశాల్లో బ్లాకులు కొనాలి : కిషన్ రెడ్డి

**న్యూస్ డెస్క్,06 జూన్ (కెరటం న్యూస్):** కేంద్ర గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి శుక్రవారం ఢిల్లీలో నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్ ఔట్‌రీచ్ ఫోరమ్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన క్రిటికల్ మినరల్స్ ప్రాసెసింగ్ సెమినార్‌లో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. క్లీన్ ఎనర్జీ, సెమీకండక్టర్స్, రక్షణ, డిజిటల్ టెక్నాలజీ రంగాలకు క్రిటికల్ మినరల్స్ (లిథియం, కోబాల్ట్, నికెల్ వంటివి) ఎంతో ముఖ్యమని, వీటి సరఫరా గొలుసును బలోపేతం చేయడానికి ఈ ఫోరమ్ ఒక వేదికగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ ఫోరమ్ ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యా సంస్థలు, పరిశోధన సంస్థల మధ్య సమన్వయ సహకారాన్ని ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం గత పదేళ్లలో గనుల రంగంలో అనేక సంస్కరణలు తెచ్చిందని, పారదర్శకంగా మినరల్ బ్లాకుల వేలం ప్రక్రియను అమలు చేస్తోందని తెలిపారు. ఇప్పటివరకు 34 క్రిటికల్ మినరల్ బ్లాకుల వేలం పూర్తయిందని, ఇందులో లిథియం, గ్రాఫైట్ వంటి ముఖ్యమైన ఖనిజాల బ్లాకులు ఉన్నాయని వెల్లడించారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (GSI) గత మూడేళ్లలో 445 ప్రాజెక్టులను చేపట్టిందని, 185 ప్రాజెక్టులకు నిధులు కేటాయించామని ఆయన చెప్పారు. ఈ ప్రాజెక్టులు ఖనిజ సంపదను గుర్తించడం, అన్వేషణను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.విదేశీ సహకారంపై కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. భారత్ ఆస్ట్రేలియా, అర్జెంటీనా, చిలీలతో క్రిటికల్ మినరల్స్ సరఫరా, అన్వేషణ, ప్రాసెసింగ్‌కు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకుందని వెల్లడించారు. ఈ ఒప్పందాలు భారతదేశ ఇంధన భద్రత, సాంకేతిక అభివృద్ధికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే, మన దేశంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (SCCL) విదేశాల్లో క్రిటికల్ మినరల్ బ్లాకులను సొంతం చేసుకోవాలని, దీని ద్వారా దేశ ఖనిజ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.సింగరేణి సంస్థ ఇప్పటికే బొగ్గు ఉత్పత్తిలో దేశంలో అగ్రగామిగా ఉందని, ఇప్పుడు విదేశీ ఖనిజ బ్లాకులలో పెట్టుబడులు పెట్టడం ద్వారా మరింత వృద్ధి సాధించాలని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేల పనితీరు సరిగాలేదు : టీపీసీసీ చీఫ్ ఆగ్రహం

**న్యూస్ డెస్క్,06 జూన్ (కెరటం న్యూస్):** టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రుల పనితీరుపై కీలక వ్యాఖ్యలు చేశారు. మెజారిటీ ఎమ్మెల్యేల పనితీరు సంతృప్తికరంగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ పనితీరును సమీక్షించుకొని సరిదిద్దుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో ఎక్కువ సమయం గడిపి, ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈనెలలోనే టీపీసీసీ కార్యవర్గ విస్తరణ, మంత్రివర్గ విస్తరణ పూర్తయ్యే అవకాశం ఉందని.. దీనికి సంబంధించి చర్చలు ఢిల్లీలో ఏఐసీసీ అధిష్ఠానంతో జరిగాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజలకు అందుతున్నాయని, తెలంగాణలో జరిగిన కులగణన దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అయితే, పార్టీ బలోపేతం కోసం ఎమ్మెల్యేలు, మంత్రులు సమన్వయంతో పనిచేయాలని, బూత్ స్థాయి నుంచి పార్టీని బలపరచాలని ఆయన ఉద్ఘాటించారు. కాంగ్రెస్‌లో పాత నాయకులు, బీఆర్ఎస్ నుంచి వచ్చిన కొత్త ఎమ్మెల్యేల మధ్య సమన్వయం కోసం ప్రయత్నిస్తున్నామని, కొన్ని నియోజకవర్గాల్లో సమస్యలున్నా వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. తెలంగాణ మంత్రివర్గంలో 18 మంది సభ్యులకు అవకాశం ఉండగా, ప్రస్తుతం 12 మంది మాత్రమే ఉన్నారు, మిగిలిన ఆరు ఖాళీలను భర్తీ చేయడానికి ఏఐసీసీతో చర్చలు జరుగుతున్నాయని, ఈ విస్తరణలో కుల, ప్రాంతీయ సమతుల్యతను పాటిస్తామని మహేష్ గౌడ్ తెలిపారు. టీపీసీసీ కార్యవర్గ విస్తరణలో బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేసే ప్రక్రియ ఈ నెలలో పూర్తయ్యే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్‌లో ఐక్యతను కాపాడటం, స్థానిక ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేయడం, 2028 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడమే తన లక్ష్యమని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్, బీజేపీలను ఎదుర్కొనేందుకు పార్టీ క్యాడర్‌ను సన్నద్ధం చేస్తామని, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలనే ఆకాంక్షతో పనిచేస్తామని ఆయన ఉద్ఘాటించారు.

# మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు

**న్యూస్ డెస్క్,06 జూన్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్‌కు శుక్రవారం సుప్రీంకోర్టు నోటీసులిచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేసిన 25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసులో సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

కాంగ్రెస్ ప్రభుత్వం 25వేల కోట్లు అవినీతికి పాల్పడిందని కేటీఆర్ గతంలో ఆరోపణలు చేశారు. కేటీఆర్ ఆరోపణలపై ఉట్నూర్ పోలీస్ స్టేషన్ లో ఆత్రం సుగుణ ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుని హైకోర్టుపై సవాల్ చేశారు కేటీఆర్.. హైకోర్టు కేటీఆర్ కు అనుకూలంగా తీర్పుచెప్పింది.

అయితే హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఆత్రం సుగుణ సుప్రీంకోర్టుకు వెళ్లారు. శుక్రవారం ఆత్రం సుగుణ పిటిషన్ పై జస్టిస్ సంజయ్ కరోల్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషన్ పై సమాధానం చెప్పాలని కేటీఆర్ కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

# ఉత్తమ్ ఏం చెప్పినా అబద్ధమే.. హరీష్ రావు ఆగ్రహం

**న్యూస్ డెస్క్,06 జూన్ (కెరటం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సమావేశం పెట్టి నిరాశపరిచిందని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. గాలి మోటార్‌పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారని... దీనికి కేబినెట్‌లో అయిదు గంటల చర్చ చేశారని వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా ముంచుతోందన్నారు. తక్షణమే మూడు డీఏలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు.

ఉద్యోగస్తులపై సర్కార్ కేసులు పెడుతోందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి గ్రామాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మించిపోయారని వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ కుమార్ ఏది మాట్లాడినా అబద్ధామే అని.. గ్లోబల్ బతికుంటే, ఉరివేసుకుని చనిపోయేవాడంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో క్రాఫ్ హాలిడే ప్రకటించిందన్నారు. 65 టీఎంసీల నీటిని ఉపయోగించకుండా చేసింది ఉత్తమ్ అంటూ ఆరోపించారు. నీతి అయోగ్ మీటింగ్‌లో ప్రధానిని రేవంత్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు.

గోదావరి బనకచర్ల కోసం బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టు వెళ్తుందన్నారు. గోదావరి బనకచర్ల మీద బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. శ్రీశైలం రైడింగ్ ప్రాజెక్టు పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును ఉత్తమ్ కుమార్ రెడ్డి అడ్డుకోవాలన్నారు. కాళేశ్వరం కుప్ప కూలిందని చెప్పే రేవంత్ రెడ్డి గంగమళ్ళకు నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలిందని కాంగ్రెస్ ప్రభుత్వం గ్లోబల్ ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# చీనాబ్ రైల్వే వంతెన ప్రారంభం..

మొదటి పేజీ తరువాయి

అనంతరం ప్రధాని చీనాబ్ రైల్వే బ్రిడ్జిని ప్రధాని నరేంద్ర మోడీ జాతికి అంకితం చేశారు. చినాబ్ నది నుంచి 359 మీటర్ల ఎత్తులో ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగింది. ఇందుకు రూ.1,486 కోట్లు ఖర్చు చేశారు. ఈఫిల్ టవర్ కంటే 35 మీటర్ల ఎత్తులో రైల్వే వంతెన ఉంటుంది. ఈ బ్రిడ్జి నిర్మాణంతో 3 గంటల ప్రయాణ సమయం తగ్గడంతో పాటు జమ్మూ, శ్రీనగర్ మధ్య కనెక్టివిటీ పెరగనుంది.అదేవిధంగా కత్రాలో రూ.46 వేల కోట్లతో విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలతో ప్రారంభోత్సవాలు చేశారు. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లింక్ ప్రాజెక్టును 272 కి.మీ మేర దాదాపు రూ.44 వేల కోట్ల వ్యయంతో నిర్మించారు. పూర్తిగా విద్యుదీకరించబడిన ఆ ప్రాజెక్టులో మొత్తం 36 టన్నెళ్లతో పాటు 943 వంతెనలు కూడా ఉన్నాయి. అనంతరం ప్రధాని మోడీ శ్రీ మాతా వైష్ణో దేవి కొలువైన కత్రా నుంచి శ్రీనగర్‌కు, శ్రీనగర్ నుంచి కత్రాకు రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. ఇక కత్రా-శ్రీనగర్ మధ్య వందే భారత్ రైలు రెగ్యులర్ సర్వీసులు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి.చీనాబ్ రైల్వే వంతెన ప్రారంభం.. జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ

# కాంగ్రెస్ పార్టీ అనుచరులకే ఇందిరమ్మ ఇండ్లు.. మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**న్యూస్ డెస్క్,06 జూన్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గృహలక్ష్మి పథకంలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపికైన లబ్ధిదారులను తీసేసి కాంగ్రెస్ పార్టీ అనుచరులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం ఆ పార్టీ దుశ్చర్యలకు నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న మాజీ ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాపై స్పందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం కేసీఆర్ చొరవతో నియోజకవర్గంలో గృహలక్ష్మి పథకానికి 3000 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. వారికి అప్పటి జిల్లా కలెక్టర్లు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయగా చాలా మంది లబ్ధిదారులు గృహలక్ష్మి ఇంటి నిర్మాణాను ప్రారంభించి సొంతింటి నిర్మాణాన్ని చేపట్టి సగం పనులు పూర్తి చేసుకున్నారని పేర్కొన్నారు. కానీ మోసపూరిత, అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గృహలక్ష్మి నిధులు ఆపేసిందని, దీంతో గృహలక్ష్మి బిల్లులు వస్తాయని అప్పులు చేసి ఇంటి నిర్మాణలను చేపట్టిన లబ్ధిదారులు రోడ్డున పడ్డారని విమర్శించారు. తమకు న్యాయం చేయాలని ఎన్ని సార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం లబ్దిదారులను పట్టించుకోకపోవడమే కాకుండా నిధులు మంజూరు చేయలేదని విమర్శించారు.

దీంతో పలువురు లబ్ధిదారులు కోర్టును ఆశ్రయించడంతో లబ్ధిదారులకు అనుకూలంగా న్యాయస్థానం స్పందించి గృహలక్ష్మి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో చేర్చి ఆర్థిక సాయం అందజేయాలని ఆదేశాలను సైతం కోర్టు జారీ చేసిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా గృహలక్ష్మి లబ్దిదారులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కోర్టు తీర్పు తమకు వ్యతిరేకంగా రావడంతో స్థానిక ఎమ్మెల్యే అధికారంలో ఉన్నాము కదా అని బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో గృహలక్ష్మి పథకానికి ఎంపికైన అసలైన లబ్ధిదారులను పక్కన పెట్టి తమ పార్టీ కార్యకర్తలకు, అనుచరులను ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులగా ఎంపిక చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా గృహలక్ష్మి లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందని, కానీ కాంగ్రెస్ పాలనలో మాత్రం తమ నాయకులకు కార్యకర్తలను, అనర్హులను ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులగా ఎంపిక చేశారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైన కండ్లు తెరిచి అసలైన లబ్ధిదారులకు అండగా ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో జిల్లాలోని లబ్ధిదారులందరితో కల్సి ధర్నాలు, రాస్తోరోకోలతో నిరసన తెలుపడంతో పాటు వారికి న్యాయం జరిగే వరకు పోరాడతామని హెచ్చరించారు.

# అన్ని నిర్ణయాలకు కేసీఆరే బాస్

**న్యూస్ డెస్క్,06 జూన్ (కెరటం న్యూస్):**కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరైన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు.. కాళేశ్వరం డిజైన్లతో తనకు సంబంధం లేదని.. అంతా ఇరిగేషన్ శాఖ చేసుకుందని అన్నారు. కాళేశ్వరం బాధ్యులను శిక్షించాలని అన్నారు ఈటల. కాళేశ్వరం కార్పొరేషన్ తో కూడా ఆర్థిక మంత్రికి సంబంధం ఉండదని అన్నారు. బడ్జెట్ కేటాయింపులు మాత్రమే ఆర్థిక శాఖ బాధ్యత అని... కేటాయింపుల ప్రకారమే నిధులు ఇచ్చామని అన్నారు. కాళేశ్వరం డిజైన్, నిర్మాణం అంతా తానే చేసుకున్నట్లు కేసీఆర్ చెప్పారని.. అన్ని నిర్ణయాలకు కేసీఆర్ బాస్ అని అన్నారు.

కాళేశ్వరం అవినీతిపై చర్యలు తీసుకోవాలని.. బాధ్యులను శిక్షించాలని కమిషన్ ను కోరినట్లు తెలిపారు ఈటల. కాళేశ్వరం ప్రాజెక్టులో తానేమీ చేయలేదని, తన దగ్గర ఏమీ లేదని అన్నారు. తెలంగాణకు మొట్టమొదటి ఆర్థిక మంత్రిగా పనిచేశానని, తెలంగాణ సమాజానికి 25ఏళ్లుగా సుపరిచితుడిని అని అన్నారు ఈటల. 2016లో తుమ్మడిహెట్టి ప్రాజెక్టు అంచనా రూ.16 వేల 500 కోట్లు అని, ఆ తర్వాత రూ. 38 వేల కోట్లకు పెరిగిందని అన్నారు.

తుమ్మడిహెట్టిపై మహారాష్ట్ర అభ్యంతరం వ్యక్తం చేసిందని.. ఆ ప్రాజెక్టు ద్వారా నీటి అవసరాలు తీరవని రిపోర్టులు వచ్చాయని అన్నారు ఈటల. ప్రత్యామ్నాయం చూడాలని ప్రభుత్వం కోరితేనే కాళేశ్వరం ఎంపిక చేశామని అన్నారు. టెక్నికల్ అంశాలన్నీ పరిశీలించాకే కాళేశ్వరం నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కాళేశ్వరానికి మొదట రూ. 63 వేల కోట్లు అంచనా వేయగా.. ఆ తర్వాత రూ. 83 వేల కోట్లకు పెరిగిందని... చివరికి ఎంతయ్యిందో తెలీదని అన్నారు ఈటల రాజేందర్.

# ఈటల వాస్తవాలు బయట పెట్టలేదు : చామల కిరణ్ కుమార్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ హయాంలో మంత్రులకు స్వతంత్ర నిర్ణయాధికారం లేదని, ఈటల ఆర్థిక మంత్రిగా నామమాత్రంగానే ఉన్నారని ఆరోపించారు.

జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలోని కమిషన్ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణ లోపాలు, ఆర్థిక అవకతవకలపై విచారణ జరుపుతోంది. అందులో భాగంగా అప్పటి ఆర్థిక మంత్రిగా ఉన్న ఈటల రాజేందర్ ను విచారించేందుకు కమిషన్ నోటీసులు జారీ చేయగా.. ఆయన నేడు కమిషన్ ముందు గంటన్నర పాటు హాజరై.. తన వాంగ్మూలం ఇచ్చారు. కేసీఆర్, హరీశ్ రావులు కూడా కమిషన్ ముందు హాజరు కానున్నారు.

# ఇండియాలో ఎలాన్ మస్క్ స్టార్‌లింక్ సేవలకు లైసెన్స్

మొదటి పేజీ తరువాయి

దీంతో త్వరలోనే భారతదేశంలో కూడా వేగవంతమైన శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సేవలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి.

తాజాగా స్టార్ లింక్ గ్లోబల్ మొబైల్ పర్సనల్ కమ్యూనికేషన్ బై శాటిలైట్ సేవల కోసం భారత టెలికాం రెగ్యులేటరీ సంస్థ నుంచి అనుమతులను పొందింది. సెక్యూరిటీకి సంబంధించి అన్ని నిబంధనలను పాటించటంతో ప్రస్తుతం ప్రభుత్వం నుంచి అనుమతులను పొందింది. దీంతో దేశంలో శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సేవలను అందించటానికి అనుమతి పొందిన మూడవ సంస్థగా స్టార్ లింక్ నిలిచింది. దీనికి ముందు రిలయన్స్ జియో, వన్ వెబ్ సంస్థలు అనుమతులు పొందాయి. అయితే ప్రస్తుతం స్పేస్ ఎక్స్ భారత స్పేస్ రెగ్యులేటరీ సంస్థ %×అ-ఞూాజవ% నుంచి కూడా అనుమతులు పొందాల్సి ఉంటుందని తెలుస్తోంది. దీనికోసం ఇప్పటికే అవసరమైన డాక్యుమెంట్లను మస్క్ సంస్థ అందించిందని తెలుస్తోంది.

ప్రస్తుతం ఎలాన్ మస్క్ స్టార్ లింక్ ఎంట్రీతో భారతదేశంలో వేగవంతమైన శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సేవలు ప్రజలకు అత్యంత చేరువకానున్నాయి. త్వరలోనే స్పెక్ట్రమ్ కూడా కేటాయించబడనుంది. ఈ రోజు కోసం ఎలాన్ మస్క్ సంస్థ దాదాపు 3 నుంచి 4 ఏళ్లుగా ఎదురుచూస్తోంది. అయితే గతంలో ప్రభుత్వం సెక్యూరిటీ కారణాలను చూపుతూ ఆలస్యం చేస్తూ వచ్చింది. మొత్తానికి సేవలను అధికారికంగా ప్రారంభించటానికి స్టార్ లింక్ గేట్ వేస్, నెట్వర్క్ ఆపరేషన్స్ సెంటర్ సహా మరిన్ని అవసరాలను పూర్తి చేయాల్సి ఉంటుందని తెలుస్తోంది.

# విభజన చట్టాన్ని ఏపీ అనుసరించలేదు: బనకచర్లపై మంత్రి ఉత్తమ్ సంచలన వ్యాఖ్యలు



**న్యూస్ డెస్క్,06 జూన్ (కెరటం న్యూస్):**పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు పై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండు రాష్ట్రాల నీటి పంచాయితీపై చిట్ చాట్ నిర్వహించిన ఆయన.. బనకచర్లపై తమ అభ్యంతరాలను జనవరిలోనే కేంద్రానికి లేఖ రాసినట్టు వెల్లడించారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. విభజన చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ అనుసరించడంలేదన్నారు. జీఆర్ఎంబీ నుంచి టెక్నికల్ అనుమతులు తీసుకోకుండానే బనకచర్లను చేపడుతున్నారని ఆరోపించారు. ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ కూడా ఇవ్వలేదని మంత్రి ఉత్తమ్ వ్యాఖ్యానించారు. ఈనెల 28న సీఆర్ పాటిల్ స్పందించి లేఖ రాశారని, గోదావరి, బనకచర్ల ప్రాజెక్టును పరిశీలిస్తామని చెప్పారని ఉత్తమ్ గుర్తు చేశారు. చట్ట వ్యతిరేకంగా కేంద్రం అనుమతులివ్వదని తాను భావిస్తున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ హాయంలోనే కృష్ణానదిపై మోసం జరిగిందన్నారు. నీటి హక్కుల కోసం ఎలాంటి పోరాటానికైనా తాము సిద్ధంగా ఉన్నామని ఉత్తమ్ పేర్కొన్నారు.

# బాధ్యత ఉండక్కర్లా.. ఏంటీ ఈ చిల్లర వేషాలు!




**న్యూస్ డెస్క్,06 జూన్ (కెరటం న్యూస్):** సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ ఐపీఎల్ టైటిల్ గెలిచింది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన టైటిల్ పోరులో ఆర్సీబీ సంచలన విజయం సాధించి మొదటిసారి ట్రోఫీ కైవసం చేసుకుంది. ఈ చారిత్రాత్మక విజయంతో అభిమానుల ఆనందానికి హద్దుల్లేకుండా పోయింది. మ్యాచ్ గెలిచిన ఆనందంలో వేలాది మంది రోడ్లపైకి వచ్చి సంబరాలు చేసుకున్నారు. ఆర్సీబీ సాధించిన విజయాన్ని తమ విజయంగా భావించారు. బాణాసంచా కాలుస్తూ సంబరాల్లో మునిగితేలారు.

మెట్రో సిటీలలో అభిమానం శృతి మించింది. రోడ్లపైకి వచ్చి క్రాకర్స్ కలుస్తూ అలజడి సృష్టించారు. వాహనదారుల్ని రోడ్డుపై నిలిపివేసి ఇష్టానుసారంగా ప్రవర్తించారు. కొందరు బట్టలిప్పి నానా హంగామా చేశారు. ఆర్టీసీ బస్సులపై ఎక్కి ఆర్సీబీ జెండాలతో నినాదాలు పలికారు. ఇంకొందరు కార్లపైకి ఎక్కి రచ్చ రచ్చ చేశారు. హైదరాబాద్ నగరంలో ఇలాంటి సంఘటనలు చాలానే జరిగాయి. అర్ధరాత్రి రోడ్లపైకి వచ్చి గూండాల్లా ప్రవర్తించారు. ఏకంగా తెలంగాణ సెక్రటేరియట్ ముందు బాణాసంచా కాలుస్తూ నానా హంగామా చేశారు. బట్టలిప్పి బస్సులపై, వచ్చిపోయే లారీలపైకి ఎక్కి పైశాచిక ఆనందం పొందారు. ఆర్సీబీ చాన్నాళ్ల తర్వాత కప్ గెలవడంతో సంతోషం ఉండొచ్చు.. బట్ ఇలా శృతిమించి ప్రవర్తిస్తే అది సొసైటీకి చెడ్డ పేరు తీసుకొస్తుంది.

హైదరాబాద్ లాంటి మహానగరంలో జూన్ 3 అర్ధరాత్రి జరిగిన సంఘటనలపై ఆందోళన వ్యక్తమవుతోంది. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని దెబ్బ తీసేలా అభిమానులు ప్రవర్తించారన్న పేరు వచ్చింది. దీనిపై హైదరాబాద్ కమిషనర్ సీవీ ఆనంద్ స్పందిస్తూ.. తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. 'బెంగళూరు తొక్కిసలాట చూసినప్పుడు మనం ఎక్కడికి వెళుతున్నామని ఆశ్చర్యం కలిగింది. ఆర్సీబీ ప్రపంచకప్ గెలవలేదు. ఆర్సీబీ జాతీయ జట్టు కాదు. బిజినెస్ పరంగా నడిచే ఓ ఐపీఎల్ ఇది. అర్ధరాత్రి 12 గంటలకు ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్‌లపైకి భారీ సంఖ్యలో యువకులు రావడం ఆందోళన కలిగించింది. వాళ్ళని అదుపుచేసేందుకు ఉన్న పోలీసులు చాలక అదనపు బలగాలను దించాల్సి వచ్చింది. పౌరులు భయం, బాధ్యత కలిగి ఉండాలి' అని సీవీ ఆనంద్ అన్నారు.

# జీపీఓలకు నియామక పత్రాలు ఇచ్చి.. విధుల్లో చేరేలా చూడండి

### రెవెన్యూ మంత్రిని కోరిన రెవెన్యూ సంఘాల నేతలు

### వారంలోపే ప్రక్రియ పూర్తి చేస్తామని మంత్రి హామీ



**హైదరాబాద్ బ్యూరో,06 జూన్ (కెరటం న్యూస్):** గ్రామ పరిపాలన అధికారుల (జీపీఓ)లకు తక్షణమే నియామక పత్రాలను అందచేసి విధుల్లో చేరేలా చూడాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు.రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని శుక్రవారం డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, టిజీటీఏ సెక్రటరీ జనరల్ పూల్ సింగ్ చౌహాన్, మహిళా అధ్యక్షురాలు ఎం.రాధ, టీజీఆర్ఎస్ఏ మహిళా అధ్యక్షురాలు సుజాత చౌహాన్ కలిశారు. రాష్ట్రంలో 3,3500 మంది జీపీఓలు నియామక పత్రాల కోసం ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మంత్రి శ్రీనివాస్ రెడ్డికి వివరించారు. వీరికి తక్షణమే నియామక పత్రాలను అందజేసి విధుల్లో చేరేలా చూడాలని కోరారు. జీపీఓల రాకతో రాష్ట్రంలోని గ్రామాల్లో రెవెన్యూ సేవలు అందించే అవకాశం ఉంటుందన్నారు. జీపీఓల విషయంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారు. వారం రోజుల లోపే ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.



# ప్రభుత్వ రుణం తీర్చుకుంటాం

### జీపీఓలుగా పూర్వ వీఆర్వో, వీఆర్ఏలకు స్థానం కల్పించడం శుభ పరిణామం

### టీజీఈ జేఏసి చైర్మన్ లచ్చిరెడ్డి గారి సారధ్యంలో ప్రభుత్వానికి కృతజ్ఞతగా పనిచేస్తాం

### పూర్వ విఆర్వోల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్రరావు ప్రధాన కార్యదర్శి వి లక్ష్మీ నరసింహులు



**హైదరాబాద్ బ్యూరో,06 జూన్ (కెరటం న్యూస్):** గత ప్రభుత్వం వీఆర్వో, వీఆర్ఏ లను చాలా చులకనగా చూస్తూ మాతృ సంస్థ రెవెన్యూ శాఖ నుంచి వేరుచేసి చెట్టుకొకరు, పుట్టకొకరుగా వివిధ శాఖలకు మార్చి చల్లచెదురైన మా జీవితాలను తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పాలన అధికారులుగా రెవిన్యూ శాఖలోకి తీసుకోవడం తెలంగాణ రాష్ట్రంలోని యావత్ విఆర్ఓ, వీఆర్ఏలకు శుభసూచకమని పూర్వ వీఆర్వోల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు, ప్రధాన కార్యదర్శి వి లక్ష్మీ నరసింహులు అన్నారు. పూర్వ విఆర్ఓ వీఆర్ఏలను జిపివోలుగా తీసుకునేందుకు ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పరీక్ష నిర్వహించి అందులో ఉత్తీర్ణులైన 3550 మందిని జీపీవోలుగా తీసుకోవడానికి శరవేగంగా అడుగుల వేస్తున్నందుకు హర్షిస్తూ తెలంగాణ ఉద్యోగ చైర్మన్ లచ్చిరెడ్డి సారధ్యంలో శుక్రవారం వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి ప్రభుత్వానికి, రెవెన్యూ శాఖ మంత్రి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో మానసికంగా శారీరకంగా హింసకు గురైన పూర్వ వీఆర్ఏ వీఆర్వోలు మళ్లీ పూర్వవైభవం సాధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి చిత్తశుద్ధిగా ఆత్మాభిమానంతో గౌరవాన్ని నిలుపుకుంటూ ప్రభుత్వానికి మద్దతుగా పని చేస్తామని వారు తెలిపారు. ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయాన్ని అయినా మనస్ఫూర్తిగా స్వాగతిస్తూ ప్రభుత్వం అడుగుజాడల్లో ముందుకు నడుస్తామని వారు తెలిపారు. శక్తి వంచన లేకుండా జిపిఓలుగా గ్రామాలలో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందజేయడంలో నిస్వార్ధంగా పనిచేస్తామని అవసరమైతే ఒక గంట అదనంగా పనిచేసి ప్రభుత్వానికి తమ చిత్తశుద్ధి నిరూపించుకుంటామని గరికె ఉపేంద్రరావు, వి లక్ష్మీ నరసింహులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి తో పాటు డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, టి జి టి ఏ రాష్ట్ర అధ్యక్షులు రాములు, టిజీటీఏ ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, టీజీటీఏ రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు రాధ, టీజీఆర్ ఎస ఏ సెక్రటరీ జనరల్ బిక్షం పూర్వ వీఆర్వోల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు రాఘవేందర్, వెంకట్, నర్సింహారెడ్డి, సత్యనారాయణ కృష్ణయ్య, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# బడుబాటకు స్పందన



**కొణిజర్ల,06 జూన్ (కెరటం న్యూస్):** ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమము పెద్దగోపతి గ్రామంలో గ్రామ సభను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద గోపతి ప్రధానోపాధ్యాయులు కె మార్కు అధ్యక్షతన నిర్వహించనైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని,ప్రభుత్వం బడులలో మీ పిల్లలని చేర్పించాలని, ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్ బుక్స్ ,ఉచిత యూనిఫామ్ ,మధ్యాహ్న భోజనం కంప్యూటర్ విద్య క్రీడలు సైన్స్ కు సంబంధించిన విషయాలు, గ్రంథాలయం మొదలైన సదుపాయాలు ఉన్నాయని, అలాగే విద్యార్థుని,విద్యార్థులకు విశాలమైన రూములు కూర్చోవడానికి డెస్క్ బెంచీలు స్మార్ట్ క్లాసులు కూడా నిర్వహించబడునని అందుకోసం గ్రామ పెద్దలు తల్లిదండ్రులు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ పాఠశాల సభ్యులు వివిధ గ్రామ ప్రముఖులు అందరు ఆలోచించి మన బడి పెద్దగోపతిలో చేర్పించాలని ఈ సందర్భంగా వారు గ్రామ సభలో తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల పెద్దగోపతి అధ్యక్షులు శ్రీమతి శైలజ, గ్రామ కార్యదర్శి రవీంద్ర, ప్రాథమిక పాఠశాల పెద్దగోపతియల్ ఎఫ్ యల్ ప్రధానోపాధ్యాయులు యం నరసింహులు, ప్రాథమిక పాఠశాల అనంతారం ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు షేక్ రంజాన్ మాదినేని నరసింహారావు,కేవీఎల్ నరసింహారావు కటారి శ్రీనివాసరావు ఎన్ శ్రీనివాసరావు రమేష్ వెంకటేశ్వర్లు రాంబాబు చావ రాజేశ్వరి సోరంపల్లి అంజనాదేవి బొజెడ్ల మాధవి లక్కినేని లలిత వనమా శైలజ, లలిత కిరణ్ మైబుతదితరులు రమాదేవి మణి మరియు బి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని బడిబాట రోజువారి షెడ్యూల్ ను నిర్ణయించినారు.

# నూతన వధూవరులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం



**హైదరాబాద్ బ్యూరో,06 జూన్ (కెరటం న్యూస్):** హైదరాబాద్ వాస్తవ్యులు యెనిగళ్ళ నీలకంతేశ్వరరావు–లక్ష్మీ ప్రసూన ల కుమారుడు మోహన్ చైతన్య వివాహం, ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం వి.వెంకటాయపాలెం వాస్తవ్యులు కుతుంబాక వెంకటరమణ–కవితల కుమార్తె వర్ష తో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వివాహ రిసెప్షన్ శుక్రవారం మియాపూర్‌లోని ఓ ప్రైవేట్ గార్డెన్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెళ్లి కుమారుడు బావ దేవభక్తిని నవీన్, నామ సేవ సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, దుద్దుకూరి రాజా తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ వద్దిరాజు



**హైదరాబాద్ బ్యూరో,06 జూన్ (కెరటం న్యూస్):** బక్రీద్ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని, ఈ పర్వదినాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం ఘనంగా జరుపుకుంటుందని, ఈ మాసంలో పవిత్ర హజ్ యాత్ర కొనసాగుతుందని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. మహ్మద్ ప్రవక్త బోధనలు మానవాళికి నాడు,నేడు, ఏనాడైనా ఆచరణీయం, అనుసరణీయం అని... ప్రేమ, శాంతి, సహనం, దయ, కరుణ, సత్యం గురించి ఉద్బోధించారని చెప్పారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల పాలనలో శాంతిభద్రతలు సజావుగా ఉన్నాయని, మైనారిటీల సంక్షేమం, అభ్యున్నతికి కృషి చేశారని ఎంపీ రవిచంద్ర తెలిపారు.రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ప్రార్థనా స్థలాల మరమ్మతులు, ఆధునీ కరణకునిధులు అందించారని, పేద కుటుంబాలకు నూతన వస్త్రాలు బహుకరించారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ముస్లిం మైనారిటీలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు గాను పెద్ద ఎత్తున గురుకులాలను నెలకొల్పారన్నారు. బాల్య వివాహాలను అరికట్టడానికి, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు షాధీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి 1,00,116 రూపాయల చొప్పున సాయమందిం చారని ఎంపీ రవిచంద్ర వివరించారు. విదేశాలలో ఉన్నత కోర్సులు అభ్యసించే యువతకు 20లక్షల చొప్పున ఉచితంగా అందజేశారన్నారు. ఈ పర్వదినం సందర్భంగా తెలంగాణ ముస్లిం సమాజానికి ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.

# పెద్దమ్మ తల్లికి ఎంపీ వద్దిరాజు ప్రత్యేక పూజలు



**హైదరాబాద్ బ్యూరో,06 జూన్ (కెరటం న్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ తో కలిసి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లిలో శ్రీశ్రీశ్రీపెద్దమ్మ దేవి అమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరయ్యారు. శ్రీశ్రీశ్రీపెద్దమ్మ దేవి, పెద్దిరాజు స్వామి వారి విగ్రహాల ప్రతిష్ఠ సందర్భంగా గ్రామంలో ఈనెల 4వతేదీన ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ మహోత్సవంలో భాగంగా శుక్రవారం ఉదయం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం డోలు, డప్పు వాయిద్యాలు, నృత్యాలు, వేద మంత్రాలు, వందలాది మంది హర్షధ్వానాల మధ్య ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, మండలి డిప్యూటీ ఛైర్మన్ ప్రకాష్ లు తమ గోత్ర నామాలతో అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు, వేద పండితులు ఆశీర్వచనాలు పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రవిచంద్ర, ప్రకాష్ లు మాట్లాడుతూ, గ్రామస్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పెద్దమ్మ తల్లి కరుణాకటాక్షాలు సూరిపల్లి వాసులపై ఎల్లప్పుడూ ఉండాలని, వానలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో సుభిక్షంగా వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ రవిచంద్ర, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ ప్రకాష్ లకు ఆలయ కమిటీ అధ్యక్షుడు దుండి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సింగారపు భాస్కర్ రాజు, కమిటీ సభ్యులు పిట్టల కొమ్మాలు,వేమ రమేష్ తదితర ప్రముఖుల ఆధ్వర్యాన గ్రామస్తులు శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.

# చిన్నారుల కళ్ళలో ఆనందమే లక్ష్యం

### 2 వందల మంది రక్తదానం చేయడం హర్షణీయం

### పుట్టినరోజు పిలుపుతో వందల మంది రక్తమివ్వడం గర్వకారణం

### ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు

### శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి



**ఖమ్మం బ్యూరో,06 జూన్ (కెరటం న్యూస్):** తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల కళ్ళలో ఆనందాన్ని చూడటమే లక్ష్యంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు "శ్రీ బాలాజీ ఎస్టేట్స్" అధినేత వాత్సవాయి రవి అభిప్రాయపడ్డారు. రవి జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. "సంకల్ప" స్వచ్ఛంద సంస్థ నేతృత్వంలో చేపట్టిన ఈ శిబిరంలో 2 వందల మంది శ్రీ బాలాజీ ఎస్టేట్స్ మార్కెటింగ్ సిబ్బంది, ఉద్యోగులు, అభిమానులు తరలి వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వత్సవాయి రవి మాట్లాడుతూ తన పుట్టిన రోజును పురస్కరించుకుని ఇచ్చిన ఒకే ఒక్క పిలుపును అందుకుని వందలాది మంది రక్తదానం చేయడం తనకెంతో గర్వంగా ఉందన్నారు. ఇది హర్షించదగిన పరిణామమన్నారు. తలసేమియా వ్యాధితో ఎంతో మంది చిన్నారులు నిత్యం నెత్తుటి యుద్ధం చేస్తున్నారని పేర్కొన్నారు. బాల్యంలోనే పసిపిల్లలు బలిపీఠం ఎక్కు కూడదని సంకల్పంతోనే ఈ గొప్ప కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.అలాంటి పిల్లలకు రక్తం ఇచ్చి కాపాడటం మనందరి కర్తవ్యంగా భావించాలని తెలిపారు. అందుకే తన జన్మదిన వేడుకల్లో ఆడంబరాలకు బదులుగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయాలని భావించినట్లు స్పష్టం చేశారు. "సంకల్ప" స్వచ్ఛంద సంస్థ సహకారంతో చేపట్టిన ఈ రక్తదాన శిబిరానికి వందలాదిగా తరలిరావడం శుభ పరిణామం అన్నారు. ఆపదలో ఉన్న వ్యక్తులను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా తల సేమియా పిల్లలకు రక్తం ఎక్కించడంతో పాటు మెడిసిన్స్ అవసరం కూడా అధికంగా ఉంటుందని బావించి శ్రీ బాలాజీ ఫౌండేషన్ తరపున 2 లక్షల రూపాయలు విరాళంగా చెక్కు రూపంలో ఇవ్వడం జరిగిందన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.



అనంతరం వత్సవాయి రవి జన్మదినాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి అందరికీ మిఠాయిలు పంచారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ వత్సవాయి రేణుక రవి, కొనిజర్ల మాజీ ఎంపీపీ గోసు మధు, ప్రధాన కార్యాలయం ఇన్ చార్జ్ పోగుల రవికుమార్, సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అనిత, రవి కుమార్, డాక్టర్ నారాయణ మూర్తి, కార్యాలయం సిబ్బంది, మార్కెటింగ్ సిబ్బంది, సంకల్ప ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ - మాజీ ఎంపీ నామ



**ఖమ్మం బ్యూరో,06 జూన్ (కెరటం న్యూస్):** భక్తి భావం, త్యాగం, సహనం వంటి మానవ విలువలకు ప్రతీక అయిన బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని, ముస్లిం సోదరులకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే బక్రీద్ ప్రజల్లో దయ, కరుణ, సేవా గుణాలను పెంపొందించాలని సందేశం ఇస్తుందన్నారు. ఈ పర్వదినం మానవత్వం, సమానత్వం, దాతృత్వం వంటి విశిష్టతలను గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్రను నిర్వర్తించాలని, సేవా దృక్పథంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బక్రీద్ సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని, సమాజంలో శాంతి, సేవాభావం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ముస్లిం సోదరులు ఈ పర్వదినాన్ని భక్తి, శ్రద్ధలతో జరుపుకోవాలని నామ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## అతిగా మద్యం త్రాగి వాహనాలు నడిపిన 26 మందికి జరిమానా



**కొత్తగూడెం లీగల్,06 జూన్ (కెరటం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోర్టులో 26 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు శుక్రవారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్.ఐ తుంగ రాకేష్ ల కథనం ప్రకారం వాహనాలు నడుపుతుండగా ఒక్కరిని (1) ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతను మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు వారు నేరం ఒప్పుకొనగా, జరిమానా విధించాగా చెల్లించారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్.ఐ. కె. నరేష్ పర్యవేక్షణలో వాహన తనిఖీ చేయుచుండగా ఇరవై తొమ్మిది మంది (9) వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు.వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేట్ విచారించగా నేరం ఒప్పుకున్నారు.వెంటనే జరిమానాలు విధించగా, అట్టి జర్మానాలు చెల్లించారు. పాల్వంచ టౌన్ ఎస్ హెచ్ ఓ కే. సుమన్ వాహన తనిఖీ చేయుచుండగా ఒక్కరు (1) ఆపి బ్రీత్ ఏనాలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం త్రాగి వాహనం నడుపుతున్నట్టుగా రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా వారు నేర%శీ% అంగీకరించి జరిమానా చెల్లించారు. కొత్తగూడెం టూ టౌన్ ఎస్ హెచ్ ఓ టి రమేష్ కుమార్ ఎస్సైలు మహమ్మద్ కెఎం అలీ ఖాన్ బి కిషోర్ అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ ఎమ్. సెల్వరాజ్ లు తమ బృందంతో వాహన తనిఖీ చేస్తూ%శీ%డగా పదిహేను (15) మందిని ఆపి పరీక్షంచెగా మద్యం త్రాగి వాహనము నడిపినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించి జరిమానా చెల్లించారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ

### భూ భారతి సర్వే వేగవంతం చేయాలి

### ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, భూ భారతి సర్వే ప్రక్రియను తనిఖీ చేసిన అదనపు కలెక్టర



**ఖమ్మం బ్యూరో,06 జూన్ (కెరటం న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించి, ప్రజల్లో నమ్మకం పెంచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్, వైరా ఏరియా ఆసుపత్రి, ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. ఆసుపత్రుల్లో అందుతున్న సేవలు, పరీక్షల గురించి అడిగి తెలుసు కున్నారు. వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, అనుమతి లేకుండా గైర్హాజరు అవడానికి వీలులేదని అన్నారు. అనంతరం భూ భారతి సర్వే పైలట్ ప్రాజెక్ట్ క్రింద చేపడుతున్న ఎర్రుపాలెం మండలం ములుగుమాడు లో సర్వే ప్రక్రియను తనిఖీ చేశారు. ఇంతవరకు జరిగిన సర్వే పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. సర్వే ప్రక్రియ నిర్ణీత సమయంలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## క్యాబినెట్ ఉనికి కోసమే సమావేశం

### ఉద్యోగులకు, నిరుద్యోగులకు క్షమాపణలు చెప్పాలి.

### మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి




**ఖమ్మం బ్యూరో,06 జూన్ (కెరటం న్యూస్):** నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలు, విస్మరించిన యువ వికాసం, నిరుద్యోగ సమస్యలు, విద్యారంగ సమస్యల పై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ఖమ్మం పట్టణం లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నిరుద్యోగ యువతకు, ఉద్యోగస్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి..6 గంటల పాటు జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆరు గ్యారెంటీలు కాదు కదా అర గ్యారెంటీ పైన కూడా చర్చ జరగలేదు.. రాష్ట్రంలో ఒక ప్రభుత్వం ఉందని ప్రజలను నమ్మించడం కోసం క్యాబినెట్ సమావేశం పెట్టినట్టుందని రాకేష్ అన్నారు. ప్రజల సమస్యలు చర్చించడానికి కాదు. ప్రజా వ్యతిరేకత కప్పి పుచ్చడం కోసం ఈ క్యాబినెట్ మీటింగ్ పెట్టారనీ, రాజీవ్ యువ వికాసానికి 16 లక్షల 22 వేల అప్లికేషన్ లు వచ్చాయని, అది వికాసం చెందక ముందే విధ్వంసం అయిందనీ, ఊరిచ్చి ఊరిచ్చీ ఒక్క డీఏ ఇస్తానంటున్నారు. 2వది ఆరు నెలల తర్వాత అంటున్నారు. అది హక్కుగా వచ్చేదే కదా? మీ గొప్పదనం ఏంటి?ఇదే జిల్లాకు చెందిన మంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రవేశ పెట్టారు. కాబట్టి, దాని పై క్యాబినెట్ లో ఎందుకు చర్చించలేదో చెప్పాలని అన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల శ్రమదోపిడి పై చర్చ జరగాలి. ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా వారికి కూడా ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయం అందాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ పై చర్చ లేదు. ఉద్యోగ నోటిఫికేషన్ ల పై క్లారిటీ రాలేదు. క్యాబినెట్ సమావేశంలో ఏం చర్చ జరిగింది అసలు!? ఎట్టకేలకు రాష్ట్రంలో పరిపాలన జరుగుతుందని, క్యాబినెట్ అంటూ ఒకటి ఉందని, గెలిపించి అధికారం ఇచ్చిన కర్మకు ఆర్నెళ్లకోసారి ప్రజల గురించి ఆలోచిస్తున్నారని మీడియా ద్వారా ప్రజలకు చెప్పడం కోసం ఈ క్యాబినెట్ మీటింగ్ పెట్టినట్టు స్పష్టమైంది. ఎనకటికి ఒక సామెత ఉండేది. ముందు నాగలి సక్కగ పోతే వెనక నాగలి సక్కగ వస్తదని.. కాని, కాంగ్రెస్ పార్టీలో దేశవ్యాప్తంగా మొదటి నుండి అంత వంకరేనాయె. రేవంత్ రెడ్డి వచ్చాక ఆది ఇంకా ఆగం ఆగం జగన్నాథం అయ్యే అని ఎద్దేవా చేశారు. కానీ, ఈ ఈ క్యాబినెట్ మీటింగ్ లో తీసుకున్న నిర్ణయాలు చూస్తే ప్రజల సమస్యలు దూరం చెయ్యడానికి, పాలన పై చిత్తశుద్ధి తో పెట్టినట్టు లేదు. ప్రజా వ్యతిరేకతను కప్పి పుచ్చడం కోసం పాలనకు డెంటింగ్ చెయ్యడం కోసం పెట్టినట్టుందని రాకేష్ రెడ్డి విమర్శించారు.మొత్తానికి రాష్ట్రంలో ప్రజలను పట్టి పీడిస్తున్న సమస్యలను కాక ప్రభుత్వాన్ని పట్టి పీడిస్తున్న కొన్ని సెలెక్టెడ్ సమస్యలను మాత్రం పరిశీలన చేసిల్లని విమర్శించారు. ఆ మంత్రివర్గమే పుచ్చు పట్టిన పందిరి గుంజతోని పందిరేసినట్టు ఉంది. వాళ్ళ నుండి ఇంతకంటే ఎక్కువ ఆశించడం కూడా వృథానే అవుతుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ, లీగల్ సెల్ నాయకులు బిచ్చాల తిరుమలరావు, గుండ్లపల్లి శేషగిరిరావు, సీనియర్ నాయకులు బొమ్మెర రామ్మూర్తి, మహమ్మద్ రసూల్, నాయకులు బంక మల్లయ్య, కోటి అనంత రాములు, ఉద్యమకారులు కోడిరెక్క ఉమాశంకర్, నెమలికొండ వంశీ, దరిపెల్లి వీరబాబు, యూత్ నాయకులు బలుసు మురళీకృష్ణ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాగంటి కోలుకోవాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్ష



**హైదరాబాద్ బ్యూరో,06 జూన్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి గురించి ఆయన బంధువును అడిగి తెలుసుకున్నారు. గోపీనాథ్ అనారోగ్యానికి గురై గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర శుక్రవారం సాయంత్రం ఆస్పత్రికి వెళ్లి ఐసీయూలో ఉన్న గోపీనాథ్ కు అందిస్తున్న వైద్యం, చికిత్స గురించి ఆయన బంధువును అడిగి తెలుసుకున్నారు. గోపీనాథ్ కు మెరుగైన చికిత్స అందిస్తున్నామని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎంపీ రవిచంద్రకు వైద్య నిపుణులు వివరించారు. ఎమ్మెల్యే గోపీనాథ్ త్వరితగతిన కోలుకుని నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.

## ఉబ్బసానికి చేప ప్రసాదంతో ఉపయోగం లేదు

### ఉబ్బస వ్యాధిగ్రస్తులకు శాస్త్రీయ వైద్యం ప్రభుత్వ కర్తవ్యం

### జెవివి రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖ వైద్యుల ఉద్ఘాటన




**ఖమ్మం బ్యూరో,06 జూన్ (కెరటం న్యూస్):** ఉబ్బసానికి చేప ప్రసాదం వల్ల ఎలాంటి ఉపయోగమూ లేదని, దీని వల్ల అనేక దుష్ఫలితాలు ఒనగూరుతాయని ఖమ్మానికి చెందిన ప్రముఖ వైద్యులు పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలోని యుటిఎఫ్ కార్యాలయంలో చేపప్రసాదం–ఉబ్బసానికి ముందు కాదు' అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖ వైద్యులు సి.భారవి, ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్పివి గణేష్‌బాబు, కొప్పు ధనమూర్తి, గోపగాని సురేందర్ పాల్గొని ప్రసంగించారు. ఉబ్బసం అనే వ్యాధి చాలా మందికి అనాదిగా ఉందని, సాధారణంగా వేసవి కాలం నుండి వర్షాకాలానికి మారే క్రమంలో అనేక ఎలర్జీలతో పాటు శ్వాస సంబంధమైన ఎలర్జీలు కూడా వస్తుందని, ఉబ్బసం ప్రధానంగా వాయు సంబంధ కాలుష్యాల వల్ల సోకే వ్యాధి అని పేర్కొన్నారు. ఊపిరితిత్తుల్లో తయారయ్యే మ్యూకస్ గొంతు ద్వారా తరచూ రావడం జరుగుతుందన్నారు. ఈ మ్యూకస్ లేదా తెమడను చేప తింటుందనే అపోహ ప్రల్లో నాటుకపోయిందని, దీనిని ఆసరాగా చేసుకుని అనేక ప్రాంతాల్లో చేప ప్రసాదం పేరుతో ఇవ్వడమనేది పెద్దమూఢనమ్మకంగా వక్తలు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కార్యదర్శి అలవాల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.మోహన్, కె.రామారావు, కోశాధికారి టి.శివన్నారాయణ, సీనియర్ నాయకులు మల్లెంపాటి వీరభద్రరావు, ఎస్వి ఆర్ పురుషోత్తమరావు, టి.రాఘవయ్య, ఆర్.శ్రీరాములు, డాక్టర్ సుబ్బారావు, జిల్లా నాయకులు నామా పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

**చేప ప్రసాదంలో శాస్త్రీయత లేదు– సి.భారవి, ప్రముఖ వైద్యులు**

చేప ప్రసాదంలో శాస్త్రీయత లేదని ప్రముఖ వైద్యులు సి.భారవి పేర్కొన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆస్మా అనేది దీర్ఘకాలిక వ్యాధి అని, దీనికి చేప ప్రసాదం ఇవ్వడం వల్ల ఎలాంటి ఉపయోగమూ లేదని అన్నారు. ఈ ప్రసాద పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందించడం సరైంది కాదన్నారు. దీనిపై జెవివి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటివి విరివిగా నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు.

**చేపప్రసాదంతో ఒక్క శాతమూ ఉపయోగం లేదు– ఎస్.వెంకటేశ్వర్లు, ప్రముఖ వైద్యులు**

ఉబ్బస రోగులకు ఇచ్చే చేపప్రసాదంతో ఒక్క శాతమూ ఉపయోగం లేదని ప్రముఖ వైద్యులు ఎస్.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జెవివి రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేప ప్రసాదంలో శాస్త్రీయత లేదన్నారు. చేప ప్రసాదం తీసుకోవడం వల్ల ఉబ్బసం తగ్గకపోకపోవడంతో పాటు అనేక దుష్ఫలితాలు ఉంటాయన్నారు. ఆస్మాకు దీర్ఘకాలిక వైద్యం ఉందని, ప్రజలు అపోహ పడి చేప ప్రసాదం తీసుకుని అనేక దుష్పరిణామాలకు లోను కావద్దని సూచించారు.

**చేప ప్రసాదంతో నష్టం– కొప్పు ధనమూర్తి, ప్రముఖ వైద్యులు**

ఉబ్బస రోగులకు ఇచ్చే చేపప్రసాదంతో నష్టం వాటిల్లుతుందని ప్రముఖ వైద్యులు కొప్పు ధనమూర్తి పేర్కొన్నారు. జెవివి రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధి అయిన ఆస్మాకు శాస్త్రీయత ఉన్న మందులు ఉన్నాయన్నారు. చేప ప్రసాదానికి శాస్త్రీయత లేదన్నారు. బతికున్న చేపను నోట్లో వేయడం వల్ల అది కడుపులోకి పోకుండా ఊపిరితిత్తుల్లోకి వెళ్తే ప్రాణాలు పోయే ప్రమాదముందని అన్నారు. దీని వల్ల నష్టమే అధికమన్నారు.

**చేపప్రసాదానికి శాస్త్రీయతలేదు.– ఎస్పివి కిషోర్‌బాబు, ప్రముఖ వైద్యులు**

చేప ప్రసాదానికి శాస్త్రీయత లేదని ప్రముఖ వైద్యులు ఎస్పివి కిషోర్ బాబు పేర్కొన్నారు. జెవివి రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేప ప్రసాదం వల్ల జబ్బు తగ్గకపోగా రోగం పెరిగే అవకాశముందన్నారు. ఆస్మాకు ప్రత్యేక ముందు కనిపెట్టారని, ఇది దీర్ఘకాలిక వ్యాధి అని అన్నారు. అశాస్త్రీయమైన మందులు వాడవద్దని సూచించారు. చేపప్రసాద పంపిణీకి ప్రభుత్వం ప్రోత్సహించడం సరైంది కాదని అన్నారు.

**చేపప్రసాద నష్టాలపై అవగాహన పెంచాలి–గోపగాని సరేందర్, ప్రముఖ వైద్యులు**

చేప ప్రసాదం వల్ల జరిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని ప్రముఖ వైద్యులు గోపగాని సురేందర్ పేర్కొన్నారు. జెవివి నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న జెవివి కార్యక్రమాల వల్ల ప్రసాదానికి వెళ్లే జనాభాను తగ్గించగలిగామన్నారు. ఇంకా అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. శాస్త్రీయత లేని ప్రసాదం వినియోగించడం వల్ల అనేక దుష్ఫలితాలు కలుగుతాయన్నారు.